# ఇంక్రిమెంటు

భాను

*

అనుకున్న ప్రకారం అతని పనిలో మూడో మాసం దొర్లిపోయేసరికి, మధ్యవర్తిగా వ్యవహరించిన కుచేలు, సెక్రటరీ రామాన్ని ఓమారు హెచ్చరించాడు!

అనుకున్నట్టూ అతనిపనిలో మూడుమాసాలూ గడిచిపోయాయి. నేను మధ్యవర్తిత్వం వహించిన అతని నడవడిక ఏలాఉంది అని అడిగాడు కుచేలు!

“అబ్బే ... ఆరకంగా అనుమానించవలిసిన మనిషికాదతను! అన్నాడు రామం!

అయితే, అతని యింక్రిమెంటు మాట...

తప్పకుండా! యీనెలలో అమలులోకొస్తుంది!

అనుకున్నట్టూ ఆకాస్తా జరిగిపోతే నాబాధ్యత కాస్తా తప్పుతుందని చూస్తున్నా!

అలాగేలెండి అంటూ రామం తనపనిలో నిమగ్నమయాడు!

ఈ విషయాన్ని తనపని అయిపోగానే యింటికొచ్చిన తిరపతికి కుచేలు చెప్పి, నేనుసలహానిచ్చినందుకు నాగౌరవాన్ని వాళ్లు నిన్ను పెట్టుకున్నందుకు వాళ్ళ అభిమానాన్ని నిలిపి, నీవిధ్యుక్తాన్ని నువు నెరవేర్చుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది అన్నాడు కుచేలు!

ఎంతమాటన్నారు ... యింట్లో తిని యిల్లు వాసాలు లెక్కపెట్టడమా...? మళ్ళా కూడు దొరకద్దూ...? అంటూ తిరపతి అది తన విధి అని నిరూపించాడు.

తిరపతి హృదయంలో ఇంక్రిమెంటు ఒక వున్నతపథం ఆక్రమించుకుని మనసుకి ఏదో చెప్పలేని ఆనందాన్ని కలిగించింది!

తన వేతనంలో ఆరుపదులికి మరోపత్తుం కలుస్తూంటే ఇంటిదగ్గర ఆర్థికసమస్యల్ని సుళువుగా పరిష్కరించుకోవచ్చు అనుకున్నాడు!

సంసారం; ఒడిదొడుకుల్లో వూగులాడుతూంటే గత్యంతరం లేక వూరుగాసివూరు గావలిసొచ్చింది! వచ్చినందుకు సానుకూల్యంగా భగవంతుడు చిన్న చూపు చూడకుండా ఆక్కడందరి అనుగ్రహానికి పాత్రుడయి వేతనంలో మరోమెట్టు అధిరోహించాడు తిరపతి!...

* * * *

మామూలుగానే నాలుగు గంటలికల్లా పనిలో కెళుతూ తన వుద్యోగాన్ని అంగలో తనకిరాబోయే అభివృద్ధినీ, మరోమారు సింహావలోకనం చేసుకుని ఆనందంలో అర్రులుచాస్తూ మెస్సుకి చేరుకున్నాడు. గుమ్మం ఎక్కుతూంటే, ఎవరు నువ్వు? అంటూ రెండు యెర్రపాగాలు యెదురుతిరిగాయి.

ఆశల్లో అంతంలేకుండా పరుగు తీస్తున్న తిరపతి హృదయం ఉలికిపడి భీతికొనికి జేరుకుంది.

...సమాధానంగా ... యిందులో పని చేస్తున్నా...!

అయితే నీచేతులేవీ?... యెర్రపాగాలు తిరపతి రెండుచేతులకి అపరాధచిహ్నంగా సంకెళ్లు తగిలించారు.

ఏమండీ? నన్నెందుకిలా తీసుకెళుతున్నారు?

తెలియదూ...? యెందుకిలా యీడ్చుకెళతానో...యికిలించాడు యెర్రపాగా.

తెలుసు! తప్పుచేస్తేనని.

ఇహ నేం...పాతపద్దేనన్నమాట...

ఒకేయి? వీడు డక్కాలుతిన్న డొక్కాలా వున్నాడురోయి! యిహ...హీ... అంటూ వెకటి యికిలింపుకి లయవేశాడు రెండోపాగా...

అదికాదండీ; నేను ఏఅపరాధం చెయ్యలేదే? నన్ను ఎందుకు తీసుకెళుతున్నారు?

ఛవ్! నోరుమూయి యిక్కడ! స్టేషనులో యే అపరాధమో యీ నోరే చెప్పుతుంది! యీ తల